# అటవీ శాఖలో ఫీల్డ్ డైరెక్టర్ పై.. బదిలీ పోటు..!?

(మొదటి పేజీ తరువాయి ) : వన్యప్రాణుల సంరక్షణ వంటి అంశాలు అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంటాయి. అలాంటి కీలక సమయంలో అటవీశాఖ నంద్యాల సర్కిల్ (ఎఫ్‌డిపిటి) చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ అధికారి బి.విజయ్ కుమార్ బదిలీ కావడం జిల్లాలో తీవ్ర చర్చనీయాంశమైంది. చట్టబద్ధ బాధ్యతలను కచ్చితంగా నిర్వర్తించినందుకే ఈ చర్యలు తీసుకున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తు న్నాయి. శ్రీశైలం పాదయాత్ర అనేది కేవలం ఆధ్యాత్మిక విశ్వాసంతో కూడిన ప్రయాణం మాత్రమే కాదు అటవీ సంరక్షణకు పరీక్షగా నిలిచే భారీ సామూహిక చలనమూ కావడం విశేషం. నల్లమల్ల అటవీ ప్రాంతం పర్యావరణపరంగా అత్యంత సున్నితమైనది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు జారీ చేసిన మార్గదర్శకాలు స్పష్టంగా ఉన్నాయి. ప్లాస్టిక్ నిషేధం నియంత్రిత మార్గాల్లోనే రాకపోకలు అగ్ని ప్రమాదాల నివారణ చర్యలు వన్యప్రాణులకు భంగం కలగకుండా పర్యవేక్షణ. ఈ ఆదేశాలను అమలు చేయడం వ్యక్తిగత నిర్ణయం కాదు అది చట్టపరమైన విధి. ఈ నేపథ్యంలో ఎఫ్‌డిపిటి బి.విజయ్ కుమార్ సారథ్యంలో అటవీశాఖ యంత్రాంగం సమగ్ర చర్యలు చేపట్టింది. భక్తులు అనధికార మార్గాల్లోకి వెళ్లకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు అగ్ని ప్రమాదాల నివారణ కోసం ప్రత్యేక బృందాలు ప్లాస్టిక్‌ను స్వాధీనం చేసుకునే చర్యలు ఇవన్నీ క్రమబద్ధంగా అమలు చేసినట్లు సమాచారం. భక్తులకు ఇబ్బంది కలగకుండా ఒకవైపు సౌకర్యాలు కల్పిస్తూనే మరోవైపు అటవీ చట్టాలను రాజీపడకుండా అమలు చేయడం సవాల్‌తో కూడుకున్న పని. ఫారెస్ట్ చీఫ్ కన్జర్వేటర్ స్థాయి అధికారి అయినప్పటికీ బి. విజయ్ కుమార్ కేవలం కార్యాలయానికి పరిమితం కాలేదు. స్వయంగా వెంకటాపురం అటవీ మార్గంలో కాలినడకన వెళ్లి పరిస్థితులను సమీక్షించడం భక్తులతో నేరుగా మాట్లాడి సమస్యలు తెలుసుకోవడం ప్లాస్టిక్ నిషేధం వెనుక ఉన్న పర్యావరణ కారణాలను వివరించడం వంటి చర్యలు ఆయన కర్తవ్య నిష్ఠకు నిదర్శనం. ఆరోగ్య సమస్యలతో నడవలేని భక్తులకు అటవీశాఖ సిబ్బంది ద్వారా సహాయం అందించడం అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించే విధంగా యంత్రాంగాన్ని సిద్ధంగా ఉంచడం ప్రజల్లో విశ్వాసాన్ని పెంచింది. అయితే ఈ సమగ్ర చర్యల మధ్యలోనే అకస్మాత్తుగా బదిలీ ఆదేశాలు వెలువడటం ప్రజల్లో అసహనానికి దారితీసింది. నిజానికి ప్లాస్టిక్‌ను నియంత్రించకుండా నల్లమల్ల అటవీ ప్రాంతంలోకి ప్రవేశించడం వల్ల వాటిని ఆహారంగా తిన్న వన్యప్రాణులు మృత్యువాత పడే ప్రమాదం ఉంది. అలాంటి ఘటనలు చోటు చేసుకుంటే బాధ్యత మళ్లీ అటవీశాఖ అధికారులపైనే పడుతుంది. ఎటు చూసినా చివరికి అటవీ అధికారులకే జవాబుదారీతనం అన్నట్టుగా పరిస్థితి మారడం గమనార్హం. సుప్రీంకోర్టు ఆదేశాలను అమలు చేయడమే తప్పా? అనే ఆవేదన జిల్లావ్యాప్తంగా వినిపిస్తోంది. ఇక్కడ మరో కీలక అంశం ముందుకు వస్తోంది. ఈ వ్యవహారంపై పూర్తి బాధ్యత సంబంధిత డివిజన్ పరిధిలోని డిప్యూటీ డైరెక్టర్లకే ఉంటుందని అటవీ శాఖ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. ఆత్మకూరు వన్యప్రాణి అటవీ డివిజన్ పరిధిలో తీసుకున్న నిర్ణయాలకు సంబంధించి ఫీల్డ్ డైరెక్టర్ టైగర్ ప్రాజెక్ట్ అధికారి పైనే చర్యలు తీసుకోవడం ఎంతవరకు సభబు, పర్యావరణ పరిరక్షణ విషయంలో రాజీ పడితే దీర్ఘకాలిక నష్టం తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇది కేవలం ఒక అధికారి బదిలీ అంశం మాత్రమే కాదు పరిపాలనా వ్యవస్థకు సంబంధించిన పెద్ద ప్రశ్నగా మారింది. చట్టాలను కచ్చితంగా అమలు చేస్తే బదిలీ భయం ఉంటే భవిష్యత్తులో ఎవరైనా ధైర్యంగా నిర్ణయాలు తీసుకుంటారా? ప్రజా ప్రయోజనం కోసం కఠినంగా వ్యవహరించగలరా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజల దృష్టిలో ఆ అధికారి సంరక్షణకు కట్టుబడి భక్తుల భద్రతను సమానంగా పరిగణించిన అధికారి. అలాంటి అధికారిపై తీసుకున్న బదిలీ నిర్ణయానికి ప్రభుత్వం స్పష్టమైన వివరణ ఇవ్వాలని సుప్రీంకోర్టు మార్గదర్శకాల అమలులో రాజీ పడని అధికారులకు రక్షణ కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. శ్రీశైలం పాదయాత్ర వంటి విశాలమైన ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో చట్టపాలన పర్యావరణ పరిరక్షణ భక్తుల సౌకర్యం ఈ మూడు అంశాలు సమానంగా అమలు చేయాల్సి ఉంటుంది. ఆ సమతుల్యతను కాపాడే ప్రయత్నం చేసిన అధికారిపై బదిలీ చర్యలు తీసుకోవడం సముచితమా కాదా అన్నది ఇప్పుడు బహిరంగ చర్చగా మారింది. నిజాయితీగా విధులు నిర్వహించిన అధికారికి బదిలీ బహుమతిగా మారకూడదనే స్వరం జిల్లాలో మరింత గట్టిగా వినిపిస్తోంది. రాజకీయ కక్ష సాధింపు తో టార్గెట్ చేస్తూ పెద్దపులి సంరక్షణ రాజకీయ నేతల చేతుల్లోకి అటవీ శాఖ వెళ్ళింది అని విమర్శలు అధికమవుతున్నాయి ఈ అంశంపై ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో వేచి చూడాల్సి ఉంది.

## సర్వం..శివహోం..!

(మొదటి పేజీ తరువాయి ) : తగిన ఏర్పాట్లు చేశారు. శివయ్య దర్శనార్థం వచ్చిన భక్తులకు ఆర్యవైశ్య అన్నదాన సత్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కాశిరెడ్డి నాయన సత్రంలో అన్నదానం నిర్వహించారు. మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ దుర్గా భోగేశ్వర ఆలయం విద్యుత్ కాంతులతో ప్రకాశిస్తూ వెలిగిపోయింది. ప్రత్యేకమైన విద్యుత్ కాంతులతో దుర్గా భోగేశ్వర ఆలయాన్ని ఆలయ అధికారులు ముస్తాబు చేశారు. పాణ్యం సీఐ కిరణ్‌కుమార్‌రెడ్డి, గడివేముల ఎస్ఐ సీసీ నాగార్జునరెడ్డి, పోలీసు సిబ్బంది, దుర్గా భోగేశ్వరస్వామి దర్శనార్థం విచ్చేసిన భక్తులకు క్యూలైన్‌లో ఇబ్బందులు కలగకుండా కంట్రోల్ చేయడం, ఆలయం బయట ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పార్కింగ్ ప్రదేశం ఏర్పాటు చేసి పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

**– భోగేశ్వర ఆలయంలో పూజల్లో పాల్గొన్న నంద్యాల జడ్జి :** భోగేశ్వర ఆలయంలో నంద్యాల జడ్జి అమ్మన్నరాజు దంపతులు, శ్రీరామకృష్ణ విద్యా సంస్థల అధినేత రామకృష్ణారెడ్డి దంపతులు పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్ఐ సీసీ నాగార్జునరెడ్డి, తహసీల్దార్ వెంకటరమణ, ఆలయ అర్చకులు, శ్యాంసుందర్‌శర్మలు పాల్గొన్నారు.

## కనకాద్రిపల్లె శివాలయంలో హుండి లెక్కింపు



**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని కనకాద్రిపల్లె శివాలయంలో ప్రతిసంవత్సరం శివరాత్రి వరకు హుండి లెక్కింపులో భాగంగా ఈసంవత్సరం రూ.30,400లు హుండిలో భక్తులు కానుకలు వేసినట్లు ఆలయ చైర్మన్ పుచ్చ వెంకటమల్లారెడ్డి తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా శివాలయంలో భక్తులకు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు, గ్రామోత్సవం నిర్వహించినట్లు పుచ్చ వెంకటమల్లారెడ్డి తెలిపారు. మరియు మండలంలోని వివిధ శివాలయాల్లో మహాశివరాత్రి సందర్భంగా శివాలయాల్లో ఉదయం అభిషేకాలు, కళ్యాణాలు నిర్వహించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా అన్నిగ్రామ శివాలయాల్లో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## మహాశివరాత్రి పర్వదినాన ఫలాలను పంపిణి చేస్తున్న టీజీపీ చైర్మన్ సంజీవకుమార్‌రెడ్డి



**నంద్యాల, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త ప్రతినిధి:** శిరివెళ్ల మండల పరిధిలోని గంగవరం గ్రామ సమీపంలో ఆంజనేయస్వామి ఆలయం వద్ద మహాశివరాత్రి పండుగ పురస్కరించుకొని టీజీపీ చైర్మన్ చెన్నారెడ్డి సంజీవకుమార్‌రెడ్డి ఉపవాస దీక్ష చేస్తున్న భక్తులకు, ప్రజలకు పండ్లు ఫలహారాలు ఆదివారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాన ఉపదీక్ష చేసే భక్తులకు, వృద్ధులకు, ప్రజలకు ఆ శివుని అనుగ్రహం పొందాలని మనసార కోరుకుంటూ పండ్లు, ఫలహారాలు పంపిణి చేసినట్లు ఆయన తెలిపారు. ఇలాగే రాబోయే రోజుల్లో మరెన్నో మంచి కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈయన వెంట గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## శివనామస్మరణలతో మారుమోగిన శైవక్షేత్రాలు



**రుద్రవరం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** మండల కేంద్రం మరియు మండల పరిధిలోని పలు గ్రామాల్లో, నలమల అటవీతీర ప్రాంతాల్లో వెలసిన శైవక్షేత్రాలు శివనామస్మరణతో మారుమ్రోగాయి. ఆదివారం నల్లమల అటవీతీర ప్రాంతంలో ప్రకృతి లోయల అందాల్లో గుహలో స్వయంబుగా వెలసిన శ్రీఉల్లేడ మల్లేశ్వరస్వామి భక్తులచే ప్రత్యేక పూజలు అందుకున్నారు. ఆలయనను తరించడానికి పలు గ్రామాల నుంచి ప్రజలు తండోపతండాలుగా బయలుదేరి నల్లమల అటవీతీర ప్రాంతాన్ని ఓం నమఃశివాయ అనే నామస్మరణతో ప్రతిధ్వనించేలా భక్తిని చాటుకున్నారు. మండల కేంద్రంలోని భాస్కర నందిశ్వరస్వామి దేవాలయంలో మండల పరిధిలోని వాసాపుర వెంకటేశ్వరస్వా ఆలయంలో మానస సరోవర లింగేశ్వరస్వాములను, పలుగ్రామాల్లో శివాలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అభిషేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం రాత్రి శివాలయాల్లో శివనామస్మరణతో భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు చేశారు. ఇలా చేస్తే పార్వతీ పరమేశ్వరుల అనుగ్రహం ఎల్లవేళల తమకు ఉంటుందని భక్తుల అపార నమ్మకం.

## శివనామస్మరణతో శివాలయాలు



**పాములపాడు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** మహాశివరాత్రి సందర్భంగా పాములపాడు మండలంలోని శివాలయాల్లో శివనామస్మరణతో కిటకిటలాడాయి. మండలంలోని వివిధ గ్రామాల్లో శివాలయాల్లో ఉదయం నుండి పండుగ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని ఇస్కాల గ్రామ సమీపంలోని ప్రసిద్ధి గాంచిన భవనాశి నది ఒడ్డున వెలసిన నందీశ్వర ఆలయంలో పండుగ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. మహాశివరాత్రి సందర్భంగా వచ్చిన భక్తులకు దాతలు ఆల్పాహారాలు ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ప్రసాదాలు ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాల నుండి ప్రతి సంవత్సరం నందీశ్వర ఆలయానికి అత్యధిక సంఖ్యలో భక్తులు వచ్చి తమ మొక్కులు తీర్చుకుంటారు. ఈసంవత్సరం కూడ భక్తులు అధిక సంఖ్యలోపాల్గొని పూజలు నిర్వహించారు.

## కాళికాంబ చంద్రశేఖర స్వామి దేవస్థానం చైర్మన్‌గా బింగుమల్ల



**నంద్యాల, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త ప్రతినిధి:** నంద్యాల పట్టణంలోని కాళికాంబ చంద్రశేఖరస్వామి దేవస్థానం చైర్మన్‌గా బింగుమల్ల సుబ్బలక్ష్మయ్యను ఎంపిక చేసినట్లు దేవాదాయశాఖ ఉత్తర్వులు జారీచేసింది. ఈసందర్భంగా బింగుమల్ల సుబ్బలక్ష్మయ్య రెండవసారి దేవస్థానం చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు.

## ముగిసిన కబడ్డీ, బ్యాట్మేటన్ పోటీలు



**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని పెట్నికోట గ్రామం వద్ద వెలసిన గుండు మల్లేశ్వరస్వామి తిరునాల ఉత్సవంలో భాగంగా ప్రతిసంవత్సరం నిర్వహించే క్రమంలో ఈ సంవత్సరం కూడ ఉమ్మడి జిల్లాల జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో కబడ్డీ, బ్యాట్మెటన్ పోటీలు నిర్వహించారు. కబడ్డీలో మొదటి బహుమతి పెట్నికోట టీమ్‌కు రూ.20 వేలు, రెండవ బహుమతి తాడిపత్రి టీమ్‌కు రూ.15 వేలు, మూడవ బహుమతి ఎంబాయి టీమ్‌కు రూ.10 వేలు, నాల్గవ బహుమతి కొలిమిగుండ్ల టీమ్‌కు రూ.8 వేలు, బ్యాట్మెంటన్‌లో గెలిపొందిన బనగానపల్లెకు మొదటి బహుమతి రూ.15 వేలు, రెండవ బహుమతి ప్రకాశం టీమ్‌కు రూ.10 వేలు, మూడవ బహుమతి నంద్యాల టీమ్‌కు రూ.8 వేలు, నాల్గవ బహుమతి తాడిపత్రికి రూ.6 వేలు జడ్పీచైర్మన ఎర్రబోతుల పాపిరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈసందర్భంగా జడ్పీచైర్మన్ మాట్లాడుతూ గెలుపోటములు సహజమే అందరు గెలిచినవారు ఓడినవారు సంతోషంగా ఉండాలని ఈసందర్భంగా ఆయన కోరారు. ఈపోటీలను తిలకించడానికి మండలంలోని వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో తరలివచ్చారు. వచ్చిన ప్రజలకు, క్రీడాకారులకు దేవస్థానంలో అన్నదానం నిర్వహించారు.


## తరలివచ్చిన భక్తులు తరింపజేసిన అధికారులు



**మహానంది, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా క్షేత్రానికి వచ్చిన భక్తులు ఏర్పాట్లను చూసి తరించిపోయారు. ఆదివారం ఉదయం క్షేత్రానికి వచ్చే భక్తుల కోసం ఈవో శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఏఈవో మధు, సూపరింటెండెంట్ నీలకంటేశ్వర్‌రాజు, సుబ్బారెడ్డిలు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వేసవి ప్రారంభం కావడంతో భక్తులకు ఎండ వేడిమి తగలకుండా క్యూలైన్ల వెంట నీడ వుండేలా పెండాల్స్‌ను ఏర్పాటు చేశారు. అలాగే దాతల సహకారంతో వాటర్ బాటిళ్లు, మజ్జిగ, ఉచిత ప్రసాదం అందజేయడంతో భక్తులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. జాగరణ కావడంతో రాత్రి కూచిపూడి నృత్యాలు, కోలాటాలు, చెక్కభజనలు, హరికథలు తదితర వాటితో భక్తులు కాలక్షేపం చేశారు. ప్రత్యేకంగా క్యూలైన్లు ఏర్పాటు చేయడంతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగలేదు. ఆలయంలో పరిసర ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డిఎస్పీ జావళి, తాలూక సిఐ శ్రీనివాసరెడ్డి, ఎస్ఐ రాంమోహన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, సురేష్‌ల ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## ఓంకారనాదంతో మారుమోగిన శైవక్షేత్రాలు

– అధిక సంఖ్యలో పోటెత్తిన భక్తులు



**బండిఆత్మకూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని బండిఆత్మకూరు మండలంలోని ఓంకారం, శివనంది, కృష్ణనంది శైవ క్షేత్రాలు ఓంకారనాదంతో మారుమోగాయి. వేలాది సంఖ్యలో భక్తులు పోటేత్తారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఆలయ చైర్మన్‌లు అల్లె చెన్నారెడ్డి, పల్లె తిరుపంరెడ్డి, ఆలయ అధికారులు నాగప్రసాద్, రామాంజనేయశర్మలు అన్ని సదుపాయాలు కల్పించారు. వేలాది సంఖ్యలో పాల్గొన్న భక్తులు స్వామివార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఓంకార క్షేత్రంలోని నాగులకట్ట వద్ద మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అయా క్షేత్రాల్లోని కోనేరుల్లో స్నానాలు అచరించి భక్తిశ్రద్ధలతో స్వామివార్లను పూజించారు. అదేవిధంగా ట్రాఫిక్ సమస్య లేకుండా నంద్యాల ఏఎస్పీ మందజావలి ఆధ్వర్యంలో పాణ్యం సిఐ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎస్ఐ జగన్‌మోహన్‌లు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. శివరాత్రిలో భాగంగా మండల పరిధిలోని శైవక్షేత్రాల్లో భక్తుల కోసం ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు ఆలయ అధికారులు ఏర్పాటు చేశారు. శైవక్షేత్రాల్లో ఓంకారనాదంతో భక్తులు తన్మయం చెందారు.

## శివనామస్మరణతో మారుమోగిన శైవక్షేత్రాలు

– భక్తులతో కిటకిటలాడిన పుణ్యక్షేత్రాలు

**కొత్తపల్లె, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** కొత్తపల్లె మండలం నల్లమల అడవుల్లో వెలసిన శైవక్షేత్రాలు శివనామస్మరణతో మారుమోగాయి. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులచే ఆలయాలు కిటకిటలాడాయి. ఆదివారం మండలంలోని సప్తనదుల సంగమేశ్వరం, కొలనుభారతి ఆలయాలు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు. శివరాత్రి సందర్భంగా సంగమేశ్వరాలయంలో వేకువజాము నుంచే భక్తులు బారులు తీరారు. సంగమేశ్వరం వద్ద కృష్ణానదిలో సాన్నాలు అచరించి కృష్ణమ్మ ఒడిలో ఉన్న పురాతన ఆలయాన్నిదూరం నుండి దర్శించుకున్నారు. అలాగే ఎగువన ఉన్న ఉమామహేశ్వర ఆలయలంలో పురోహితుల ఆధ్వర్యంలో భక్తులు చేయించుకున్నారు. కాశీరెడ్డినాయన సత్రం ఆధ్వర్యంలో ఉచిత అన్నదానకార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శివపురం, గ్రామశివారులో వెలసిన రాష్ట్రంలో ఏకైక సరస్వతీ దేవి ఆలయంగా విరాజిల్లు తున్న కొలనుభారతి ఆలయానికి భక్తులు చేరకొని అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి ఆలయ పురోహితులు శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక అలంకరణ చేసి ప్రాతకాలంలో మేలుకోల్పు మంగళహారతి వంటి విశేష పూజలు నిర్వహించారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు సప్తశివాలయాలను దర్శించి దేవతామూర్తులకు విశేషపూజలు నిర్వహించారు. ఇక్కడ ప్రత్యేకంగా ఎక్కువగా శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని భక్తులు జాగరణ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొంటారు. వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా దేవాదాయశాఖ అధికారులు, సిబ్బంది ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు.



## రోడ్డు ప్రమాదంలో కేసు నమోదు

**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని బెలుంగుహల ముందర గత శనివారం రాత్రి బెలుం సింగవరం గ్రామానికి చెందిన బిజ్జం శివారెడ్డి (65) నడుస్తురోడ్డు దాటుతుండగా బెలుం గ్రామ వైపు నుండి అవుకు మండలం రామాపురంకు చెందిన లక్ష్మీరెడ్డి కుమారుడు సుర రామ వెంకటేశ్వర్‌రెడ్డి అతివేగంగా మోటార్ సైకిల్‌తో వచ్చి రోడ్డుదాటుతున్న బిజ్జం శివారెడ్డిని ఢీకొట్టగా రక్తగాయాలు అయ్యాయి, ఆదివారం కొలిమిగుండ్ల పోలీస్‌స్టేషన్‌లో బిజ్జం విశ్వనాథ్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు కొలిమిగుండ్ల పోలీసులు తెలిపారు.


## శ్రీరామలింగేశ్వరాయ..

– శివనామస్మరణతో మహాశివరాత్రి వేడుకలు



**నందవరం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో హర హర మహాదేవ.. శ్రీరామలింగేశ్వరాయ అంటూ భక్తులు భగవంతుని దర్శించుకున్నారు. ఆదివారం తెల్లవారుజాము నుండి స్వామివారికి రుద్రాభిషేకం, పాలాభిషేకం, గంగాభిషేకం వంటి ప్రత్యేక పూజలతో భక్తులు పూజించారు. ముందుగా తుంగభద్ర నదిలో గంగస్నానం అచరించి అనంతరం స్వామివారి ఆశీస్సులు పొందారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం రామలింగేశ్వరుని దర్శనం కోసం వేలాది భక్తులు తరలిరావడం విశేషం. రామలింగేశ్వరస్వామి ఆలయానికి గురజాల వాస్తవ్యులు బెంగుళూరులో నివాసం ఉంటూ, మాజీ భారత్ క్రికెటర్ అభిమాన్య మిథన్ ఉత్సవ విగ్రహాలు దేవాలయానికి అందజేశారు. దేవాలయానికి భక్తులతో పాటు రాజకీయ నాయకులు ప్రభుత్వ అధికారులు న్యాయవాదులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామలింగేశ్వరస్వామి ఆలయం మొత్తం శివనామస్మరణతో మారుమోగింది. భక్తుల రద్దీ అధికంగాఉండడంతో దేవాలయంలో అభిషేకాలు, ప్రత్యేక దర్శనాలు నిలిపివేశారు. కర్నాటక, తెలంగాన, ఆంధ్రరాష్ట్రాల నుండి వచ్చిన భక్తులకు ఎలాంటి అవాంఛనీయన సంఘటనలు జరగకుండా దేవాలయ ప్రాంగణంలో ప్రతిష్టమైన గేట్లను ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దేవాదాయ ధర్మదాయశాఖాధికారి రాంప్రసాద్ ఎమ్మిగనూరు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చిరంజీవి, నందవరం ఎస్ఐ తిమ్మారెడ్డిలు కల్పించారు.

## కలుగోట్లలో చెట్టుకు ఉరివేసుకొని యువకుడు మృతి



**వెల్దుర్తి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కలుగోట్ల గ్రామానికి చెందిన ఆకుల నాగమద్దిలేటి కుమారుడు ఆకుల నాగశేషు(24) అనే యువకుడు శనివారం అర్ధరాత్రి ఉరి వేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. కుటుంబసభ్యుల వివరాల మేరకు ఇతను ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేసేవాడని, గత కొంత కాలంగా మద్యానికి బానిస కావడంతో భార్య మద్యం మానకుంటే తను నీతో ఉండనని చెప్పిన వారం రోజుల క్రిత పుట్టినిల్లు అయిన చెరుకులపాడు గ్రామానికి వెళ్లింది. ఆమె తిరిగి రాకపోవడంతో మనస్థాపానికి గురైన ఇతను గ్రామ సమీపంలోని సుంకులమ్మ ఆలయం వద్ద ఉన్న చెట్టుకు త్రాడుతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇతనికి తల్లితండ్రులు, భార్య, ఒక కుమారుడు ఉన్నాడు. ఈ సంఘటనపై వెల్దుర్తి ఎస్సై నరేష్ కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని వెల్దుర్తి సిహెచ్‌సికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పజెప్పారు.

## చుంచు ఎర్రగుడిలో రాతిదూలం పందెం పోటీలు

**క్రిష్ణగిరి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** మండల పరిదిలోని చుంచు ఎర్రగుడి గ్రామంలో రామలింగేశ్వరస్వామి శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని రాతిదూలం పందెం పోటీలు జరుగునని గ్రామపెద్దలు ఉత్సవ కమీటీ సభ్యులు తెలిపారు. సోమవారం ఉదయం 9గంటల నుండి పోటీలు నిర్వహింపబడునన్నారు. బహుమతులు రూ 40116, రూ30116, 20116, రూ10116, రూ5116 అందజేస్తామన్నారు మొదటి బహుమతి పెద్దమద్దయ్య, రెండవ బహుమతి చిన్నమద్దిలేటి, మూడవ బహుమతి నడిపి మద్దయ్య, చిన్నమద్దయ్య, నాలుగవ బహుమతి రవికుమార్ ఐదవ బహుమతి బాల రంగడు బహుమతులు ప్రదానం చేయనున్నారు. ఈ ఉత్సవాల్లో పాల్గొనే రైతులు ముందు గానే పేర్లు నమోదు చేసుకొని ఆరువందలు ఎంట్రీఫీజు చెల్లించాలన్నారు. ఉత్సవ కమీటీ నిభంధన మేరకు నడుచుకోవాలన్నారు.

## వైభవంగా మహాశివరాత్రి వేడుకలు



**క్రిష్ణగిరి, ఫిభ్రవరి 15, ప్రభాతవార్త :** మండల పరిదిలోని అన్ని శివాలయాల్లో మహాశివరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. వేకువజామున నుంచే భక్తులు అభిషేకాలకు బారులు తీరారు. వేద మంత్రోచ్ఛరణాలతో, పంచామృతాలతో శివుడిని అభిషేకాలు చేశారు. రాత్రంత జాగరణ నుండి మహదేవుడిని ఆరాధిస్తే సకల కోరికలు నేరవేరుతాయని పురాణగాథలలో ఉన్నది. మండలంలోని లక్క సాగరం, చుంచు ఎర్రగుడి గ్రామాల్లో శివపార్వతుల కల్యాణ వేడుకలు జరుగును. లక్కసాగరంలో సోమవారం ఉదయం 6.50 నిమిషముల నుంచి 8.30 మధ్యన కుంభలగ్న పు ష్కరాంశం నందు కల్యాణవేడుకలు జరుగును. సాయింత్రం 4.30 గంటల తరువాత స్వా మి వారి రథోత్సవం జరుగును. తదుపరి పల్లకీ సేవ జరుగును. ఈ వేడుకలను ఈ ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని వంశపారంపర్య దర్మకర్తలుపి. లక్ష్మిరెడ్డి, పి. రామకృష్ణారెడ్డి తెలిపారు. ఉత్సవాల్లో పాల్గొనే భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమం ఉంటుందన్నారు. చుంచు ఎర్రగుడి గ్రామంలో తహసీల్దార్ రోశుగ్రామపెద్దలతో కలిసి భక్తులు పూజలు నిర్వహించారు.

## హోరా హోరిగా బండలాడుగు పోటీలు



**బండిఆత్మకూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ఓంకార క్షేత్రంలో రైతన్నల కోసం రైతు సంబరాలు ఘనంగా నిర్వహించడం అనవాయితీ ఈమేరకు శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి కెసికెనాల్ ప్రాజెక్టు చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డిల ఆధ్వర్యంలో ఓంకార క్షేత్రంలో నిర్వహించిన రైతు సంబరాల్లో దాదాపు 20 జతల వృషభరాజములు పాల్గొన్నాయి. ఈపోటీల్లో ఓంకారక్షేత్రం ఆలయ చైర్మన్ అల్లె చెన్నారెడ్డి, అల్లే ఈశ్వర్‌రెడ్డిల అధ్యక్షతన హోరాహోరిగా బండలాడుగు పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో ప్రథమ విజేతగా బీరం పుల్స్, జేపిఆర్ పుల్స్, జూపల్లె ప్రభాకర్‌రెడ్డికి చెందిన వృషభరాజములు ప్రథమ విజేతగా నిలిచాయి. పోటీల్లో గెలుపొందిన 9 వృషభరాజములకు బహుమతులు అందజేశారు. హోరాహోరిగా జరిగిన బండలాగుడు పోటీలను తిలకించేందుకు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బుల్లితెర అర్టిస్టు సెల్వరాజ్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో సోమశేఖర్‌గౌడ్, భూమా వెంకటేశ్వర్‌రెడ్డి, సిద్ధం ప్రతాపరెడ్డి, సుమన్‌కుమార్‌రెడ్డి, చింతకుంట్ల శ్రీనివాసరెడ్డి, సుబ్బలక్ష్మయ్య, పార్లపల్లె మురళీమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడుతున్న శైవక్షేత్రాలు



**బేతంచెర్ల, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఆదివారం అర్థరాత్రి లింగోద్భవ అనంతరం నిర్వహించే కల్యాణ మహోత్సవానికి స్వామివార్ల ఉత్సవ మూర్తులు అయా ఆలయాలకు ఇప్పటికే చేరుకున్నాయి. ప్రముఖ శైవక్షేత్రమైన శ్రీముచ్చట్ల మల్లిఖార్జునస్వామి భ్రమరాంబిక సమేత దేవస్థానం నందు ఉదయం నుండే భక్తులు స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించుకొని మొక్కులు తీర్చుకున్నారు. బుగ్గాని పల్లె సమీపంలో కొలువైన శ్రీ బ్రహ్మసూత్ర నాగలింగేశ్వరస్వామి ఆలయంలో ఎంబాయి భోగేశ్వరస్వామి ఆలయంలో పట్టణంలోని సిద్దేశ్వరస్వామి ఆలయం, పూదోట మఠంతోపాటు అన్నిశైవ క్షేత్రాల్లో భక్తులు స్వామివారికి అభిషేకాలు, పూజలు నిర్వహించారు. లింగోద్భవ కార్యక్రమం తిలకించేందుకు అయా ఆలయాల్లో భక్తుల కాలక్షేపార్థం భజనలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

# కన్నుల పండువగా.. మల్లన్న పాగాలంకరణ..!

**(మొదటి పేజీ తరువాయి ) :** పూర్వకంగా రుద్రమంత్రా లను పటిస్తుండగా దాదాపు నాలుగు గంటలకు పైగా..జ్యోతిర్లింగ స్వరూపుడైన శ్రీ స్వామి వారికి అభిషేకం జరిపించారు.ఆలయ ప్రాంగణంలోని పవిత్రమైన మల్లికా గుండములోని జలంతోనూ, పంచామృతా లతోనూ, పలు ఫలోదకాలతోనూ అభిషేకం చేశారు. పెళ్లి కుమారునికి పాగాలంకరణ: లింగోద్భవ కాల మహా రుద్రాభిషేకం ప్రారంభమైన వెంటనే పాగాలంకరణ ప్రారంభించబడింది. బ్రహ్మోత్సవాలలో జరిగే ఈ పాగాలంకరణ ఎంతో ప్రత్యేకత ఉంది. మన వివాహాల్లో పెండ్లి కుమారునికి తల పాగా చుట్టడం ఒక సాంప్ర దాయం. ఈ ఆచారమే శ్రీశైలం ఆలయములో పాగాలంకరణ పేరుతో ఆనువాయితీగా కొనసాగు తుంది. ఈపాగ స్వామివారి గర్భాలయ విమాన శిఖరము నుండి ముఖమండపంపై ఉండే నందులను అనుసంధానం చేస్తూ అలంకరించడం జరిగింది. పాగలను సమర్పించే భక్తులు నియమంతో భక్తిని మేలవించి రోజుకు ఒక మూర చొప్పున సంవత్సరములు 365 మూరల పొడవుతో ఈ పాగాను నేస్తారు. ఈ పాగాలం కారాలను అలంకరించే వ్యక్తి దిగంబరుడై పాగను అలంకరిస్తాడు. దిగంబరుడై పాగను అలంక రించవలసి ఉన్నందున పాగాలంకరణ సమయ ములో ఆలయంలో విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తారు. చిమ్మ చీకటిలో పాగ లంకరణ చేయడం ఎంతో నేర్పుతో కూడుకున్న పని. యధావిధిగా రాత్రి 10 గంటల నుండి ప్రకాశం జిల్లా చీరాల మండలం హస్తినాపురం గ్రామానికి చెందిన పృధ్వి వెంకటేశ్వర్లు తనయుడు పృధ్వి సుబ్బారావు స్వయంగా తెచ్చిన పాగతోపాటు ఇతర భక్తులు సమర్పించిన పాగలను కూడా స్వామివారికి అలంకరించారు.

**ఆది దంపతులకు ప్రత్యేక వేదికపై కళ్యాణోత్సవం:** రాత్రి గం.12:00 లకు స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం వైభవంగా జరిపించారు. కన్నుల పండుగ జరిగిన ఈ కళ్యాణోత్సవములో స్వామివారు పట్టు వస్త్రాన్ని ధరించి తలపై ఒకవైపు గంగమ్మను, మరోవైపు నెలవంకను, మెడలో రుద్రాక్షమాలను, నుదుట విభూది రేఖలను, పట్టు వస్త్రాలను ధరించి పెండ్లి కుమారుడుగా ముస్తాబు అయ్యారు. కాగా అమ్మవారు కూడా పట్టు వస్త్రాలను ధరించి నుదుట కళ్యాణ తిలకాన్ని బుగ్గన చుక్కను సర్వాభారణాలను ధరించి పెండ్లి కుమార్తె అయి స్వామికి సరి జోడి అనిపించుకున్నారు. మంగళ సూర్యనాధాలతో వేదమంత్రాల నడుమ నేత్రానందంగా ఈ కళ్యాణోత్సవం జరిగింది. అంతకు ముందుగా ఈ లీల కళ్యాణానికి కంకణాలను స్వామి అమ్మవారి ఆభరణాలను యజ్ఞోపవీతాన్ని బాషీకలను ఊరేగింపుగా కళ్యాణ వేదిక వద్దకు తీసుకొని వచ్చారు. ఈ కళ్యానోత్సవములో లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ ముందుగా అర్చక స్వాములు కళ్యానోత్సవం సంకల్పాన్ని పటిస్తారు. తరువాత కళ్యాణత్సవం నిర్విఘ్నంగా జరగాలని గణపతి పూజ జరిపించబడింది. ఆ తరువాత వృద్ధి అభ్యుదయాల కోసం పుణ్యాహవాచనం చేశారు. తర్వాత స్వామివారికి మధువర్కం సమర్పించబడి శ్రీ స్వామి అమ్మవార్లకు వస్త్రాలను సమర్పించ బడ్డాయి. తరువాత భాషికా ధారణ కార్యక్రమం జరిగింది. ఆ తర్వాత గౌరీ పూజ జరిపించ బడింది. స్వామి అమ్మవార్ల మధ్య తెర సెల్లను ఏర్పరచి మహా సంకల్ప పట్టణం చేయడం జరిగింది. అనంతరం సుముహూర్త సమయములో స్వామి అమ్మవార్లకు జీలకర్ర, బెల్లం సమర్పించారు. ఆ తరువాత మాంగల్య పూజలు జరిపించి అమ్మవారికి మాంగల్య ధారణ జరిపించబడింది. తరువాత తలంబ్రాలు బ్రహ్మముడి కార్యక్రమాలను జరిపి భక్తులకు ఆశీర్వచనాన్ని అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి, ఎస్పీ సునీల్ శరణ్, ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు పి.రమేష్ నాయుడు, ఆలయ ఈవో ఎం. శ్రీనివాసరావు, ఉత్సవాల ప్రత్యేక అధికారి చంద్రశేఖర్ ఆజాద్, ప్రజా ప్రతినిధులు అధికారులు,అర్చక స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీగిరి క్షేత్రంలో ప్రారంభమైన ఉత్సవాలు



**ఆస్పరి,ఫిబ్రవరి 15,ప్రబాతవార్త:** మండల పరిధిలోని బిణిగేరి గ్రామంలో శ్రీగిరి క్షేత్రంలో కొలువైన శ్రీపంచ లింగేశ్వరస్వామి ఉత్సవాలు మహా శివరాత్రి పురష్కారించుకొని గ్రామంలో రామిరెడ్డి గారి భరత్ చంద్రారెడ్డి ఇంటి నుండి శ్రీశివపార్వతుల ఉత్సవ మూర్తులు ప్రత్యేకంగా అలంకరించిన వాహానంలో ఆశీనులు కాగా గ్రామంలో భాజా భజంత్రీలు, నందికోలు, భూచక్రపు గొడుగులు, సేవ మధ్య స్వామివారు ఆలయానికి ఊరేగింపుగా వెళ్ళారు. ఆదివారం ఉదయం 8 గంటలకు స్వామివారికి సహస్ర గరిక పుష్ప, సాహితి గణపతి హోమం, 9 గంటలకు గంగపూజ, కంకణాధారణ నిర్వహించారు. సాయంత్రం 4 గంటలకు స్వామివారి ఉత్సవ మూర్తులను బీరప్పడోళ్ళు మధ్య భూచక్ర గొడుగులు, గడస్థంభం ఊరేగింపు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు శ్రీనివాసనాయన, రమాదేవి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పంచాంక్షరీ నామంతో మారు మ్రోగిన శివాలయాలు



**నందికొట్కూరు,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురష్కారించుకొని ఆదివారం పట్టణంలో శివాలయాలు ఓం నమశ్శివాయ అనే పంచాంక్షరీ నామంతో మారు మ్రోగాయి. పట్టణంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన పురాతన శ్రీ ఉమా రామలింగేశ్వరసా ్వమి దేవాలయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. రాత్రి 12 గంటలకు లింగోధ్భవ కాలంలో స్వామివారికి అభిషేకం పూజలు, ఒంటి గంటకు శ్రీపార్వతి పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం అంత్యంత వైభవంగా జరుగుతుందని అర్చకులు, నిర్వాహాకులు కేదారప్ప, గంగాధరప్ప తెలిపారు.

## ఇది ప్రజా వ్యతిరేక బడ్జెట్



**నందికొట్కూరు,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా వ్యతిరేకమైన బడ్జెట్ అని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.నాగేశ్వర్‌రావు విమర్శిం చారు. ఆదివారం స్తానిక పార్టీ కార్యాల యంలో మండల కమిటీ సమావేశం టి.గోపాలకృష్ణ అధ్యక్షతన నిర్వహిం చారు. ఆయన మాట్లాడుతు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ 2026-27 రాష్ట్ర బడ్జెట్ 3.32 లక్షల కోట్లు భారీ బడ్జెట్ ప్రవేశపెట్టినప్పటికి కర్నూలు ఉమ్మడి జిల్లాకు మొండి చేయి చూపించారని, పెండింగ్ ప్రాజెక్టులకు కొత్త ప్రాజెక్టులకు ప్రతిపాదనలకు నిధులు కేటాయంచలేదన్నారు. హంద్రీనీవా ద్వారా మిడుతూరు మండలానికి ఎత్తిపోతల ద్వారా సాగునీరు అంధిస్తామని హామీ ఇచ్చారని కానీ బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదని, గుండ్రురేవుల ప్రాజెక్టుకు నిధులు కేటాయించక పోవడం మూలంగా కె.సి.రైతాంగానికి తీవ్ర అన్యాయం జరిగిందన్నారు మహిళలకు ఇస్తామన్న సంక్షేమ పథకాల ఊసేలేదన్నారు. విభజన సంధర్భంగా ఇచ్చిన హామీ మేరకు కర్నూలుకు హైకోర్టు ప్రస్థావన లేదని, ఈ బడ్జెట్ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మరియు అప్పులు వస్తాయని ఆశతో బడ్జెట్ ప్రతిపాదన పెట్టారని ఆయన తెలిపారు. సిపిఎం నాయకులు ఉస్మాన్‌బాష, నాగన్న, షాజిదాబీ, నాయక్ పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్‌లో కర్నూలు జిల్లాకు తీవ్ర అన్యాయం



**ఆదోనిలీగల్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త;** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కర్నూలు జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందని, రాష్ట్ర బడ్జెట్‌లో పత్తా లేని జిల్లా ప్రాజెక్టులు, కేటాయింపులు ేఏసిన వాటికి అంతంత మాత్రమే నిధులు కేటాయించారని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వెంకటేశులు, సీనియర్ నాయకులు ఈరన్న తెలిపారు. ఆదోని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా శ్రీనివాస భవన్ సర్కిల్‌లో సీపీఎం పార్టీ పట్టణ, మండల కార్యదర్శులు లక్ష్మన్న, లింగన్న ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఎం నాయకులు వెంకటేశులు, ఈరన్న మాట్లాడుతూ బడ్జెట్‌లో జిల్లాకు మళ్లీ మొండిచేయి చూపారన్నారు. కూటమి ప్రజాప్రతినిధులు సమాధానం చెప్పాలన్నారు. బడ్జెట్‌లో జిల్లాకు ఎటువంటి ప్రత్యేక బడ్జెట్ కేటాయించలేదన్నారు. ప్రాజెక్టుల నిర్వహణ కోసం కేవలం రూ.479 కోట్లు కేటాయించి చేతులు దులుపుకున్నారని గుర్తు చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి బడ్జెట్ సవరణ చేస్తూ జిల్లాకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు గోపాల్, తిప్పన్న, వీరారెడ్డి, వీరేష్, వెంకటేష్, నాగరాజు, తిక్కప్ప, నాగేంద్ర, కృష్ణమూర్తి, వీరేష్, సూరి పాల్గొన్నారు.

## ఆదోని జిల్లా సాధనే లక్ష్యంగా పోరాడుదాం

**- ఆదోని జేఏసీ నాయకులు - 92వ రోజుకు చేరిన రిలే దీక్షలు**



**ఆదోనిలీగల్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త;** ఆదోని జిల్లా సాధనే లక్ష్యంగా పోరాడుదామని ఆదోని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. ఆదోని జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) మద్దతుగా ప్రకాష్‌నగర్, భాస్కర్‌రెడ్డి నగర్, కల్లుబావికి చెందిన పగడాల వారి ఆడపడుచులు 92వ రిలే నిరాహార దీక్షల్లో కూర్చొన్నారు. పగడాల జయమ్మ, పగడాల జానకమ్మ, పగడాల పార్వతి, మురువిణీ లక్ష్మి, కాత్రికి మల్లేశ్వరి, చిగిళి దేవక్కమ్మ, పగడాల శారదమ్మ, పగడాల లక్ష్మి, బెస్త లక్ష్మిలు దీక్షల్లో కూర్చొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదోని పశ్చిమ ప్రాంతం ఐదు నియోజకవర్గాలు మంత్రాలయం, ఎమ్మిగనూరు, పత్తికొండ, ఆలూరు, ఆదోని నియోజకవర్గాల్లో అత్యంత వెనుకబడి ఉన్నాయన్నారు. ఆదోని జిల్లా సాధనతో ఆ నియోజక వర్గాలు అభివృద్ధి చెందుతాయన్నారు. వేదావతి నుంచి మొలగవల్లి దగ్గర ఎనిమిది టీఎంసీలతో రిజర్వాయర్ నిర్మాణం చేయడంతో కర్నూలు పశ్చిమ ప్రాంతం ప్రతి ఎకరాకు సాగు, తాగునీరు ఇవ్వడానికి ఉపయోగకరంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కర్నూలు పశ్చిమ ప్రాంత ప్రాజెక్టులకు నమమాత్రంగా బడ్జెట్ కేటాయించిందన్నారు. ఆదోనిని జిల్లా చేసేంత వరకు దీక్షలు విరమించబోమని వారు తెగేసిచెప్పారు.జేఏసీ నాయకులు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## కరివేములలో గుడిసె దగ్ధం...

**- రూ.6 లక్షలు ఆస్తి నష్టం**



**దేవనకొండ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త;** మండల పరిధిలోని కరివేముల గ్రామంలో ఆదివారం ప్రమాదవశాత్తు గుడిసె దగ్ధమైన ఘటనలో రూ.6 లక్షలు ఆస్తి నష్టం వాటిల్లింది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన దళిత చిన్న వన్నూరప్ప, గంగమ్మ దంపతులకు చెందిన గుడిసెలో గ్యాస్ లీకేజీ కావడంతో మంటలు వ్యాప్తి చెందాయి. గమనించిన కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో గ్రామానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. అప్పటికే పూర్తిగా గుడిసె కాలిపోయి, అందులో ఉన్న రూ.2 లక్షల నగదు, 3 తులాల బంగారం, 20 తులాల వెండి, నిత్యావసర సరుకులు కాలిపోయాయి. దీంతో బాధితా కుటుంబ సభ్యులకు రూ.6 లక్షలు నష్టం సంభవించిందని గ్రామస్తులు తెలిపారు. బాధితా కుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటడంతో చూపరుల హృదయాలను కలిచి వేసింది.

## హంద్రీనీవా, వేదావతి ప్రాజెక్టులపై రాష్ట్ర ప్రభుత్వం వివక్ష చూపడం తగదు



**దేవనకొండ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త;** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆలూరు, పత్తికొండ నియోజకవర్గాలకు తీవ్ర అన్యాయం జరిగిందని సీపీఎం పార్టీ జిల్లా నాయకులు బి.వీరశేఖర్ అన్నారు. ఆదివారం ఆయన స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ పత్తికొండ నియోజకవర్గంలో కరువుకు శాశ్వత పరిష్కారంగా కేటాయించబడ్డ హంద్రీనీవా, వేదావతి ప్రాజెక్టులు ఏళ్లు గడుస్తున్నా పూర్తి కావడం లేదని, పాలకుల నిర్లక్ష్యానికి ప్రజలు శిక్ష అనుభవిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హంద్రీనీవా ద్వారా 65 వేల ఎకరాలకు, పందికోన రిజర్వాయర్ నుంచి సాగునీరు రావాల్సి ఉండగా, ప్రధాన కాలువ పంట కాలువలు నేటికీ అసంపూర్తిగా ఉండడం వల్ల సాగునీరు అందని పరిస్థితి నెలకొందన్నారు. పందికోన రిజర్వాయర్ నుంచి సాగు కోసం నిర్దేశించబడిన కాలువలకు వెంటనే పంట కాలువల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. దేవనకొండ మండలంలోని గుండ్లకొండ దగ్గర, పత్తికొండ మండలంలోని హోసూరు, మద్దికెర మండలంలోని బురుజుల దగ్గర స్లూయిజ్ ఏర్పాటు చేసి సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మిర్చి దిగుబడులతో వెళ్తున్న వాహనం టైరు పేలి బోల్తా...

**- ప్రమాదంలో కౌతాళం మండలం బంటకుంట వాసి మృతి**
**- మృతిపట్ల సంతాపం తెలిపిన మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి**



**కౌతాళం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త;** కర్ణాటక రాష్ట్రంలోని చిత్రదుర్గ సమీపంలో మిర్చి దిగుబడులతో వెళ్తున్న టాటా ఏసీ గూడ్స్ వాహనం టైరు పేలిన ప్రమాదంలో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కౌతాళం మండలం బంటకుంట గ్రామానికి చెందిన వీరనాగ రోడ్డుపై ఎగిరి పడడంతో తలకు గాయాలై అక్కడిక్కడే మృతిచెందాడు. వీరనాగ మృతితో గ్రామంలో విషాధఛాయలు అలుముకున్నాయి. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రైతులు పండించిన ఎండుమిర్చి అమ్మేందుకు కర్ణాటకలోని బ్యాడిగికి వంద సంచులు టాటాఏసీ గూడ్స్ వాహనంలో వేసుకుని వెళ్తుండగా కర్ణాటకలోని చిత్రదుర్గ వద్ద వీరు ప్రయాణిస్తున్న వాహనం టైరు పేలడంతో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో వీరనాగ రోడ్డుపై పడి తల పగిలి అక్కడికక్కడే మృతిచెందాడు. గోవర్ధన్ అనే వ్యక్తి కాలు విరిగింది. చాకలి ఈరన్న పరిస్థితి విషమంగా ఉంది. ఆటోలో మొత్తం డ్రైవర్తతో కలిపి ఏడుగురు ఉన్నారు. మృతిచెందిన వీరనాగను చిత్రదుర్గ ఆసుపత్రికి తరలించారు. గోవర్ధన్, చాకలి ఈరన్నను మెరుగైన వైద్యం కోసం చిత్రదుర్గ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చనిపోయిన వీరనాగకు వివాహామై మూడేళ్లయ్యింది. సంతానం లేరు. వీరనాగ మృతితో కుటుంబ సభ్యులు బోరుమని విలపించారు.

**- చిత్రదుర్గ జిల్లాలో రోడ్డు ప్రమాదం కలిచివేసింది - మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి**



కర్ణాటక రాష్ట్రం చిత్రదుర్గ వద్ద కౌతాళం మండలం బంటకుంట గ్రామానికి చెందిన వీరనాగ మిర్చి లోడుతో వెళ్తూ రోడ్డు ప్రమాదంలో మృతిచెందడం చాలా బాధకరమని, ఈ విషయం తనను కలిచి వేసిందని మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి వాపోయారు. ఫోన్ ద్వారా బాధితా కుటుంబ సభ్యులను అడిగి విషయాలను తెలుసుకున్నారు. వారిని పరామర్శించారు. పార్టీ అండగా ఉంటుందని, ధైర్యంగా ఉండాలని భరోసానిచ్చారు. యువ రైతు వీర నాగ మృతి తీరనిలోటని వాపోయారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని, వారికి మెరుగైన వైద్యం అందించేలా చూస్తామని చెప్పారు.

## కర్నూలులో బూత్ స్థాయిలో టీడీపీ పటిష్టతపై సమీక్షా



**కర్నూలు, హాస్పిటల్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** కర్నూల్ టౌన్ 25వ వార్డు పరిధిలోని 77, 78వ బూత్‌లలో తెలుగుదేశం పార్టీ బూత్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పాలకవీటి విజయకుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, టి.జి భరత్, పల్లా శ్రీనివాస్, కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ తదితరుల ఆదేశాల మేరకు నిర్వహించబడింది. వార్డ్, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జ్‌లు, కన్వీనర్లు మరియు పార్టీ నాయకులు పాల్గొని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి అత్యధిక మెజార్టీ సాధించేలా బూత్ స్థాయిలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు.

## కరివేన గ్రామంలో సిసి రోడ్ల పనులు ప్రారంభం



**ఆత్మకూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సహకారంతో కరివేన గ్రామానికి నూతన సిసి రోడ్లు పనులు చేపట్టేందుకు ఎంతో కృషి ఎమ్మెల్యే చేస్తున్నారని టిడిపి మండల సీనియర్ నాయకులు శివ ప్రసాద్ రెడ్డి, మండల అధ్యక్షుడు, రవీంద్రబాబులు అన్నారు ఆదివారం మండల పరిధిలోని కరివేన గ్రామంలో 60 లక్షలతో నూతన సిసి రోడ్డు నిర్మాణం పనులకు భూమి పూజ చేశారు ముందుగా గ్రామ నాయకులు నాగేంద్ర బాలుడు ఓబులేసు ఆధ్వర్యంలో టెంకాయ కొట్టి పనులను ప్రారంభించారు. టిడిపి గ్రామ నాయకులు మండల సీనియర్ నాయకులు మాట్లాడుతూ కరివేన గ్రామ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ కోట్లాది రూపాయల నిధులు కేటాయించి గ్రామాన్ని అభివృద్ధి పథకంలో నడిపిస్తున్నారని అన్నారు. పల్లెబాట కార్యక్రమంలో భాగంగా కోట్లాది రూపాయలు నూతన సిసి రోడ్ల నిర్మాణం పనులకు చేపట్టడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక శ్రీశైలం నియోజకవర్గం అభివృద్ధి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సాధ్యమవుతుందని తెలియజేశారు. సీనియర్, కాంట్రాక్టర్ రమణారెడ్డి టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి



**ఆత్మకూరు, ఫిబ్రవరి15, ప్రభాతవార్త :** దేశం గర్వించదగ్గ ఆధ్యాత్మికవేత్త, సంఘ సేవకులు, సుగాలి గిరిజనుల జాతిపిత, ఆరాధ్య దైవం సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ అని గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జవహర్ నాయక్, గిరిజన నాయకులు ఈశ్వర్ నాయక్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఇందిరేశ్వరం గ్రామంలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతిని ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధర్మియాడి, భీమానాయక్ దంపతులకు మొదటి సంతానంగా జన్మించిన సేవాలాల్ మహారాజ్ పుట్టుకతోనే సంపూర్ణ జ్ఞానం కలిగినవాడని, సుగాలి గిరిజనుల ఆరాధ్య దైవం జాతిపిత, సేవాలాల్ మహారాజ్ జన్మదినోత్సవాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని, శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15 సెలవు దినంగా ప్రకటించాలని, సేవాలాల్ మహారాజ్ జయంతిని సుగాలి గిరిజన జాతి ప్రజలు ఒక పండుగలాగా జరుపుకుంటారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మా నాయక్,నాగరాజు నాయక్, పెద్ద లక్ష్మనాయక్,హారీష్ నాయక్,శివమణి నాయక్, రాధ బాయి,జయమ్మ బాయి,నాగమ్మ బాయి, సుభద్ర బాయి,కేషమ్మ బాయి,యశోద బాయి, రాజేశ్వరిబాయి,కళావతి బాయి తదితరులు పాల్గొన్నారు.

## 19నా శివాజీ జయంతి గర్జన.. ముఖ్య అతిథిగా చీకోటి ప్రవీణ్..



**ఆదోని, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** హిందూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలకు ఆదోని పట్టణం సర్వం సిద్ధమవుతోంది. ఈ నెల 19వ తేదీన నిర్వహించ తలపెట్టిన ఈ భారీ వేడుకల పోస్టర్‌ను నిర్వాహకులు శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు కునిగిరి నీలకంఠ మరియు మంజుల వెంకటేష్ మాట్లాడుతూ.. ఈ ఏడాది శివాజీ జయంతిని పురస్కరించుకుని పట్టణంలో ముందెన్నడూ లేని విధంగా భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ వేడుకలకు చీకోటి ప్రవీణ్ ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారని వారు వెల్లడించారు. శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలను చాటిచెప్పేలా కళాకారుల ప్రదర్శనలు. పట్టణ ప్రధాన పురవీధుల గుండా అట్టహాసంగా ఛత్రపతి శివాజీ శోభాయాత్ర సాగనుంది."ధర్మాన్ని ప్రేమించే ప్రతి ఒక్కరూ, శివాజీ మహారాజ్ ఆశయాలను గౌరవించే భక్తులు ఈ వేడుకల్లో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలి." అని తెలియచేసారు. కార్యక్రమంలో నిర్వాహకులు ఉపేంద్ర కుమార్, సాయి ప్రసాద్ వాల్మీకి,ఆదూరి విజయ్ కృష్ణ,ఘనేశ్వర్,అంజాయ్ కుమార్,శివ రాజ్,ఏకోబోతే శ్రీకాంత్,కాశీ విశ్వనాథ్,వినయ్ పాల్గొన్నారు.

## మాజీ మంత్రి శిల్పామోహన్‌రెడ్డితో వైసిపి కౌన్సర్లు బేటీ



**నంద్యాల, పిబ్రవరి 15, ప్రభాతవార్తప్రతినిధి :** రాష్ట్ర మాజీ మంత్రి శిల్పామోహన్‌రెడ్డితో వైసిపి మున్సపల్ కౌన్సులర్లు నంద్యాలోని అయన నివాసములోబేటీ అయ్యారు. నంద్యాల మున్సపాల్టి గత నాల్గు సార్లు శిల్పా చేతిలోనే ఉంది. అయితే 5వ సారి కూడా నంద్యాల మున్సపాల్టిని వైసిపి ఖాతాల్లో జమ చేసుకునేందుకు మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి పావులు కదుపుతున్నారు. అయితే ఇటీవల వైసిపి సన్నిహితుడు పార్టికి రాజీనామా చేసి తెలుగు దేశం తీర్థము పుచ్చుకున్నారు. అలాగే మరికొందరు పార్టిని వీడనున్నారని విశ్వనీయంగా తెలియడము హైదరబాదు నుండి మాజీ మంత్రి శిల్పాప నంద్యాలకు చేరుకున్నట్లు తెలుస్తోంది,. గత మున్సపల్ ఎన్నికల్లో నంద్యాల ఉన్న 42వార్డులకు గాను ఏకంగా 37 వార్డులు వైసిపి ఖాతాలో పడ్డాయి,. తెలుగు దేశం కేవలము 4తోనే సరిపెట్టుకుంది.అయితే రాష్ట్రంలో అదికారము తెలుగు దేశంది ఉండటము చాలా మంది అ పార్టివైపు చూపుమరల్చుతున్న తరుణంలో పెద్దాయన రంగ ప్రవేషముచేసినట్లు సమాచారము దీనితో అదివారము ఉదయం నుండి మొత్తం కౌన్సులర్లుతో పెద్దాయన బేటీ అయినట్లు తెలుస్తోంది. మార్చి నెలల్లో మున్సపల్ ఎన్నికలు జరుగుతాయనే ప్రచారము రావడముతో వైసిపి కౌన్సులర్లుఒక్కొక్కరు జారుకోకుండా చక్కదిద్దే పనిలో పెద్దాయన ఉన్నట్లు సమాచారము

## శివనామ స్మరణతో మార్మోగిన ఆలయాలు

**- ఘనంగా శివరాత్రి వేడుకలు - రాత్రి శివాలయాల్లో జాగరణ చేసిన భక్తులు**



**హోలహర్వి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త;** మండలంలోని ప్రతి గ్రామంలోని శివాలయాల్లో ఆదివారం శివరాత్రి పండగను భక్తులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఆయా శివాలయాలకు వెళ్లి శివుడికి జలాభిషేకం, కుంకుమార్చన, పంచామృతాభిషేకం, మహామంగళహారతి తదితర విశేష పూజలు నిర్వహించారు. భక్తుల శివనామ స్మరణతో మార్మోగాయి. భక్తులు శివనామంతో ఉపవాస దీక్షలు, ఆకుపూజ, గంగపూజ, జలాభిషేకం, అభిషేకం వంటి పూజలతో ఆలయాలన్నీ కిటకిటలాడాయి. రాత్రిపూట కళా నృత్యాలు, భజనలు, శివనామ పాటలతో రాత్రంతా భక్తులు శివాలయాల వద్ద జాగరణ చేపట్టారు.

## గోనెగండ్లలో కన్నుల పండుగగా శివరాత్రి వేడుకలు



**గోనెగండ్ల, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఆదివారం శివరాత్రి వేడుకలు భక్తులు భక్తి శ్రద్దలతో వైభవంగా జరుపుకున్నారు.భక్తులు ఉదయమే పుణ్యస్నానాధులు ఆచారించి శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా దేవాలయాల్లో స్వామి వారిని పూలతో కనుల విందుగా అలంకరించారు. రుద్రాభిషేకం, పంచామృతాభిషేకం నిర్వహించారు. అమ్మవారికి కుంకుమార్చన, ఆకుపూజ, మహామంగళ హారతి ఇచ్చారు. వీవర్స్ కాలనీలో ఉన్న శివాలంలోని నీలకంఠేశ్వరస్వామికి భక్తులు పెద్ద ఎత్తున సాముహిక అభిషేకం పూజలు నిర్వహించారు.అనంతరం సాయంత్రం గోనెగండ్లలోని ఈశ్వరదేవాలయంలో వీరశైవమఠం ఫీఠాధిపతి శివయ్యస్వామి శివపార్వతులకు కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు.ఈ కళ్యాణ కార్య క్రమానికి గ్రామంలోని పెద్దలు మహిళలు,యువకులు పెద్దఎత్తున హజరయ్యారు.ఆ ప్రాంతం శివనామ స్మరణతో మారుమోగి పోయింది,పెద్దనేలటూరు గ్రామంలో శివరాత్రి సందర్భంగా ఈశ్వరదేవాలయంలో స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించారు.పూజలు నిర్వహించారు. భక్తులు ఉపవాసం ఉన్నారు.ఆయా గ్రామాలలో సాయంత్రం శివరాత్రి సందర్భంగా రాత్రి జాగరణ కార్యక్రమాన్ని భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు. నాటకాలు, భజనలు,చేపట్టారు.

**-శివస్వాముల దీక్షావిరమణః-** శివమాల దీక్ష వేసిన శివస్వాములు రెండురోజుల ముందుగా శ్రీశైలం కాలినడకన వెళ్లి అక్కడ మల్లికార్జునస్వామి వారికి ఇరుముడిసమర్పించి స్వంత గ్రామాలకు చేరుకున్నారు. దీంతో శివరాత్రి రోజు అర్ధరాత్రి లింగోద్భవ సమయంలో గోనెగండ్లలోని శివాలయంలో శివమాల దీక్ష విరమణ చేశారు. శివస్వాములు ప్రత్యేక పూజలు,పాటలు,భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## బ్రహ్మేశ్వరస్వామికి పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి పూజలు...

**- భక్తులకు అల్పాహారం వడ్డింపు...**



**వెల్దుర్తి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** కామేశ్వరిదేవి సహిత బ్రహ్మేశ్వరస్వామికి మహాశివరాత్రి సందర్భంగా పత్తికొండ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి కుటుంబసభ్యులతో కలిసి ఆదివారం బ్రహ్మగుండం క్షేత్రానికి చేరుకొని స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ అర్చకులు ఆమెకు తీర్థప్రసాదాలు అందించారు.మహాశివరాత్రి సందర్భంగా సాయంకాలం నుంచి రాత్రి వరకు బ్రహ్మగుండానికి వచ్చే భక్తులకు చెరుకులపాడు గ్రామం కీ.శే.కె.శివారెడ్డి,కె.చెరుకులపాడు లక్ష్మీనారాయణరెడ్డి,వైకాపా కార్యకర్త సాంబశివుడుల సంస్మరణార్థం వారి కుటుంబసభ్యులు వైకాపా రాష్ట్రకార్యదర్శి కె.ప్రదీప్ కుమార్‌రెడ్డి, పత్తికొండ నియోజకవర్గ వైకాపా ఇంచార్జ్ దివంగత చెరుకులపాడు నారాయణరెడ్డి సతీమణి పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి,డాక్టర్.కె.వెంకట్రామిరెడ్డి వారి కుటుంబసభ్యులచే భక్తులకు అల్పాహారం వడ్డించారు.కంగాటి కుటుంబీకుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అల్పాహార శిబిరాన్ని మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి కుటుంబసభ్యుల చేతుల మీదుగా ప్రారంభించి భక్తులకు వారు స్వయంగా వడ్డించారు.ఆ పరమేశ్వరుని కృపతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని మొక్కుకున్నామన్నారు.ఈ కార్యక్రమం లో కంగాటి వాసంతమ్మ,బూర్గల సర్పంచ్ భువనేశ్వరమ్మ,క్రిష్ణగిరి ఎంపిపి కంగాటి వెంకటరామిరెడ్డి, కంగాటి రాంమోహన్‌రెడ్డి, వంశీధర్‌రెడ్డి, జడ్పీటిసి దాదిపోగు సుంకన్న,కొత్తూరు వెంకటేశ్వరరెడ్డి, మాధవస్వామి, రాధాక్రిష్ణారెడ్డి,రామయ్య,పత్తికొండ నియోజకవర్గ వైకాపా యూత్ ప్రెసిడెంట్ నర్సింగ్ అశోక్‌కుమార్‌రెడ్డి, నాయకులు మలెపల్లి అనంతరెడ్డి, సంజీవరెడ్డి, విక్రమసింహారెడ్డి, చక్రపాణిరెడ్డి, శేఖర్‌చౌదరి, సీతారామయ్యతదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మగుండంలో శర్మాస్ యుపిపాఠశాల విద్యార్థుల కోలాటం



**వెల్దుర్తి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** శివరాత్రి పండుగ పురస్కరించుకొని వెల్దుర్తి పట్టణ సమీపంలోని శైవక్షేత్రమైన బ్రహ్మగుండంలో ఆదివారం పట్టణానికి చెందిన శర్మాస్ యుపి పాఠశాల కరస్పాండెంట్ రంగమణి మేడం ఆధ్వర్యంలో విద్యార్థులు కోలాటం ఆడారు.ఆలయ ప్రాంగణంలో, ఆర్యవైశ్య అన్న సత్రంలో చిన్నారులు కోలాటాలు ఆడి అందరిని అలరించారు.దీంతో ఆలయ కమిటీ నిర్వాహకులు బొమ్మన రాజశేఖర్‌రెడ్డి,ఆలయ అధికారులు హనుమంతరావు,ఇఓ ఆంజనేయులు వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో శర్మాస్ యుపి పాఠశాల కరస్పాండెంట్ రంగమణిమేడం,హెచ్ఎం దుర్గ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాలలో ట్రాఫిక్ సిగ్నల్స్ గందరగోళం - వాహనదారుల్లో ఆందోళన

- ఏడాదికి లక్షల్లో ఖర్చు..
- మున్నాళ్ళ ముచ్చటగా.. సిగ్నల్స్ లైట్స్

**నంద్యాల, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త ప్రతినిధిః** నంద్యాల పట్టణంలోని పద్మావతినగర్, మున్సిపల్ ఆఫీస్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ సిగ్నల్స్ గందరగోళం సృష్టిస్తున్నాయి. గ్రీన్ సిగ్నల్ వెలిగిన వెంటనే రెడ్, ఆ వెంటనే మళ్లి గ్రీన్ ఇలా ఎటువంటి క్రమం లేకుండా మారుతున్న సిగ్నల్స్ కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సిగ్నల్స్ సరిగా పనిచేయక పోవడంతో జంక్షన్ వద్దట్రాఫిక్ నిలిచిపో తుంది. కొందరు డ్రైవర్లు గ్రీన్ పడిందని ముందుకు కదలగానే వెంటనే రెడ్ వెలగడంతో గందరగోళ పరిస్థితి ఏర్పడుతోంది. దీంతో వెనకవాహనాలు కూడ అకస్మాత్తుగా అగాల్సి వస్తోంది. వాహనదారులు చెబుతున్నదేమిటంటే సిగ్నల్స్ సరిగా పనిచేయడం లేదు గ్రీన్ వచ్చిన వెంటనే రెడ్ పడుతుంది. ఇలా ఉండడంతో ఏమిచేయాలో అర్థం కావడం లేదు. సిగ్నల్స్ దాటి వెళ్లితే పోలీస్‌ఫైన్ పడుతుందేమోనని



భయపడుతున్నామని వారు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల తరచు పద్మావతినగర్, మున్సిపల్ అఫీసు వద్ద గల ట్రాఫిక్ సిగ్నల్స్ సరిగా పనిచేయడం లేదని స్థానికులు చెబుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సిగ్నల్స్ సరిచేయాలని వాహనదారులు కోరుతున్నారు. సమస్య పరిష్కారం కాకపోతే ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్‌కు ప్రతియేట లక్షల్లో అధికారులు ఖర్చుచేస్తున్నారు ఖర్చుచేసిన మున్నాళ్ళకే యధావిధిగా మారిపోతుంది. ఎప్పడు పనిచేస్తాయో అర్థం కాని పరిస్థితి. గ్రీన్ లైట్ వెలిగిందని ముందుకు పోయేలోపు రెడ్ లైట్ వెలగడం గందరగోళంతో అన్నివైపుల వచ్చే వాహనదారులు కన్ఫ్యూజ్ అయి ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు నిర్లక్ష్యం వహించకుండా వెంటనే మరమ్మత్తులు చేయాలని పేర్కొంటున్నారు. మరో చిత్రం ఏమిటంటే సిగ్నల్స్ లైట్ వద్ద ఎడమవైపు వాహనాలు వెళ్లవచ్చు అని వాహనదారులకు తెలుసో లేదో తెలియదు కానీ ఎడమవైపు నిలబడుతూ ఇబ్బందులు పెడుతున్నారు. లైసెన్సు తీసుకునేటప్పుడు ఎడమవైపు వెళ్లవచ్చని అనేది తెలియకపోవడం విశేషం. మరో విశేషం ఏమిటంటే పద్మావతి అర్చీవద్ద ట్రాఫిక్ పోలీసులు వాహనాలకు ఫైన్‌లు మాత్రమే వేస్తారు కానీ అక్కడ ఎడమవైపు వాహనాలు నిలబడిన వారికి చెప్పడం మా పనికాదని కేవలం ఫైన్‌లు మాత్రమే వేస్తాం అన్నదోరణిలో ఉన్నారు.

# కురువంశ నిత్యాన్న దాన సత్రం అభివృద్ధికి నా సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది

: కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు..

**శ్రీశైలం,(కర్నూల్ సిటీ) ఫిబ్రవరి 15,ప్రభాతవార్త :** కురువంశ నిత్యాన్న దాన సత్రం అభివృద్ధిలో భాగంగా ప్రస్తుతం ఉన్న 56 గదులను 100 గదుల నిర్మాణం కోసం కావాల్సిన అనుమతుల విషయం లో పూర్తి సహకారం అందిస్తానని ఎంపీ బస్థిపాటి నాగరాజు తెలిపారు. శివరాత్రి బ్రహ్మోత్సవాలు కార్యక్రమంలో భాగంగా కర్నూల్ ఎంపీ నాగరాజు ఆదివారం శ్రీశైలం చేరుకున్నారు. దర్శనం తర్వాత ఆయన కురువ సంఘ సత్రం చేరుకున్నారు. కురువ సంఘం సత్రం తో పాటు అన్నదాన కార్యక్రమాన్ని సందర్శించి 5 వ రోజు అన్నదాన కార్యక్రమం ను ప్రారంభించారు. సత్రం లోని సదుపాయాలు చూసి సంతోషం వ్యక్తం చేశారు. గత 5 రోజుల నుండి రోజుకు దాదాపు 8,000 మందికి పైగా ఉచిత భోజనం అందిస్తున్న విషయం తెలిసి ఆశ్చర్య పోయారు. అన్నదాన కార్ర్యమాన్ని ఇదేవిధంగా కొనసాగించాలని ఆయన కోరారు. తర్వాత సత్రం ఆవరణ లో ఆంధ్ర, తెలంగాణ నుండి వచ్చిన భక్తులను ఉద్దేశించి ఎంపీ మాట్లాడారు. కర్నూల్ జిల్లా ప్రజలకు



ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు. కురువ సంఘం అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని ఎంపీ తెలిపారు. ప్రజా సమస్యలు ఉంటే సంఘాల ప్రతినిధులు తెలుపాలన్నారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం ప్రస్తుత ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్రం అధ్యక్షులు రంగస్వామి, సభ్యులు గుడిసె శివన్న కూడా మాట్లాడారు. వీరు ఎంపీ గారి సహకారం కోరడం తో ఆయన పై విధంగా హామీ ఇచ్చారు. నిత్యాన్న దానం కోసం వస్తువులు సేకరించినారని ఎమ్మిగనూరు కు చెందిన అంపయ్య, ఉరుకుందు, వీరన్న లను అభినందించి, ఎంపీ నాగరాజు సత్కరించారు. అదే విధంగా గత 5 రోజుల నుండి అన్నదానం కోసం వంటలు చేసి భక్తులకు, సరఫరా చేసి పూర్తి సేవలు అందించిన పర్ల గ్రామానికి చెందిన, మహానంది, మల్లికార్జున, నాగన్న, రాముడు, జయరాముడు, చిన్న బుడ్డన్న, గోపాల్, రామకృష్ణ, తో పాటు సేవలందించిన వారిని అభినందించి సత్కరించారు. అటు తర్వాత కర్నూల్ జిల్లా కురువాసంఘం, శ్రీశైల కురువ సత్రం కమిటీ తరుపున ఎంపీ నాగరాజు ను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో వీరితో పాటుగా కురువ సంఘం జిల్లా అధ్యక్షులు కురువా శ్రీనివాసులు కూడా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సత్రం ప్రెసిడెంట్ రంగ స్వామి, సభ్యులు గుడిసె శివన్నతో పాటు, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, కోశాధికారి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, మహేష్, ఉప కార్యదర్శి ప్రసాద్, సభ్యులు నాగన్న, నాగశేషులు, శివ, బీరప్ప, తో పాటు, ఆఫీసు సిబ్బంది హరికృష్ణ తిమ్మయ్య, సుబ్బయ్య, ఉభయ రాష్ట్రాల భక్తులు పాల్గొన్నారు.

# నంద్యాల అభివృద్ధికి,కార్యకర్తలు పునరంకితం కావాలి

- రాష్ట్ర మ ంత్రి ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త ప్రతినిధిః** తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే అసలైన బలం మరియు ప్రాణవాయువు అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. ఆదివారం నంద్యాల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు వెన్నంటి ఉండి నడిపించిన కార్యకర్తలకు ఎల్లప్పుడు సముచితస్థానం ఉంటుందని వారి సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని భరోసా ఇచ్చారు. నంద్యాల నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకిబలంగా తీసుకెళ్లాలన్నారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత క్షేత్రస్థాయికి తీసుకెళ్లాలని ప్రతికార్యకర్త సమన్వయంతో పనిచేస్తు పార్టీ బలోపేతానికి పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.

# యాగంటిలో కిక్కిరిసిన భక్తులు

: శివరాత్రి సందర్భంగా యాగంటి లో భక్తుల రద్దీ
: స్వామి వారిని దర్శించుకున్న వేలాది మంది భక్తులు



**బనగానపల్లె ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** ప్రముఖ శైవ క్షేత్రం యాగంటి ఉమామహేశ్వరుల దేవస్థానం శివరాత్రి పర్వ దినం సందర్భంగా భక్తులతో కిక్కిరిసింది. స్థానికులే



కాకుండా సుదూర ప్రాంతాల నుండి వేలాదిగా భక్తులు తరలి వచ్చి స్వామి వారి దర్శనం కోసం క్యూ లైన్ లో నిలుచొని స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామి వార్లకు ప్రత్యేక పూజలుశివరాత్రి సందర్భంగా ఆలయ అర్చకులు ప్రాతః కాలమునుండే స్వామి వారికీ ప్రత్యేక పూజలు చేశారు. కుంకుమార్చనలు సహస్ర నామ దీపావళి, రుద్రాభిషేకం జరిపించారు. రాత్రి 12 గంటలకు లింగోద్భవ ప్రత్యేక పూజలు, తెల్లవారుజామున 4.30 నిముషాలకు అనగా సోమవారం స్వామి వారికీ కళ్యాణం జరిపించునున్నట్లు ప్రధాన అర్చకులు మహేశ్వర శర్మ తెలిపారు. స్వామి వారిని దర్శించుకున్న ప్రముఖులు రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కుటుంబ సమేతంగా, బనగానపల్లె జూనియర్ సివిల్ కోర్ట్ న్యాయమూర్తి ప్రతిమ కుటుంబ సభ్యులతో స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. భక్తులకు దర్శన ఏర్పాట్లు ఘనంస్వామి వారి దర్శనం కోసం వచ్చిన భక్తులు ఎటువంటి ఇబ్బందులకు గురికాండ ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. దింతో గతం కంటే ఏర్పాట్లు బాగున్నాయని భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు.

# ఈనెల 17న అహోబిలంలో దర్శనం నిలిపివేత

**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్తః** అహోబిలం బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయ గర్భగుడిని సుగంధ పరిమళాలతో శుద్ధి చేసేందుకొరకు ఈనెల 17 మంగళవారం ఎగువ, దిగువ ఆలయాల్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు స్వామివారి దర్శనం నిలిపివేస్తున్నామని అహోబిల మఠం ఈవో రామానుజన్ ఆదివారం తెలిపారు. అహోబిలంలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దర్శనం కోసం వచ్చే భక్తులు గమనించాలన్నారు. తిరిగి సాయంత్రం 3 గంటల తరువాత స్వామివారి దర్శన కార్యక్రమం యధావిధిగా ఉంటుందన్నారు.



# మహాశివరాత్రికి.. శ్రీ సీతారాముల దర్శనం కరువు

: మహానందిలో నేను చెప్పిందే వేదం అంటున్న అధికారి..
: భక్తుల మనోభావాలు దెబ్బతీసిన అధికారి..
: శ్రీశైలం లో సంఘటన జరిగిన మార్పు రాని అధికారి

**నంద్యాల ఫిబ్రవరి 15 ప్రభాతవార్త ప్రతినిధి :** మహాశివరాత్రి పండుగ కు అధికారుల ధోరణితో భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఓ అధికారి నేను చెప్పిందే వేదంగా నడుచుకోవాలని సాక్షాత్తు శ్రీరాముడు దర్శనంనలేకుండా చేయడంతో భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రాల నుంచి శివ భక్తులు అధికంగా శ్రీశైలం, మహానంది కి అధిక సంఖ్యలో కాలినడకన వస్తారు. ప్రధానంగా కర్ణాటకకు చెందిన శివ భక్తులు ఆ శివయ్య దర్శనం కోసం వ్యయప్రయాసలు తట్టుకొని దర్శనం కోసం వస్తుంటారు. శ్రీశైలంలో శివ భక్తులను క్యూ లైన్లలో గంటల తరబడి పెట్టడం మంచి నీళ్ళు, ఆహారం లేకపోవడం, దర్శనం లభించకపోవడంతో శివ భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ క్యూ లైన్లు పడగొట్టి ముందుకు దూసుకుపోవడంతో కట్టడి చేయడానికి పోలీసులు లాటి ఛార్జ్ చేశారని ఆరోపణలు వినిపించాయి. ఈ నేపథ్యంలోనే శ్రీశైలంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, జాయింట్ కలెక్టర్ అక్కడే ఉంటూ శ్రీశైలం కు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షిస్తున్నారు. రాష్ట్రంలో ఈ సంఘటన హాల్ చల్ చేసిన విషయం తెలిసిందే. ఇంత జరిగిన మహానందిలో ఆ అధికారి తీరు మరకపోవడం విశేషం. మహానంది కి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగా వైభవంగా జరుగుతాయి. లక్షల్లో వచ్చే శివ భక్తులకు ఓ సమస్య ఎదురైంది. శివ కేశవులకు నిలయం మహానంది ఆలయం. మహానంది వచ్చిన భక్తులకు శ్రీ సీతారాముల దర్శనం కరువైంది. శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర దర్శనం అనంతరం రామాలయంలో శ్రీ సీతారాములను దర్శనం చేసుకోవడం ఆనవాయితీ. గతంలో ఎన్నడు లేని విధంగా రద్దీ అధికంగా ఉన్నారని శ్రీ సీతారాముల వారి దర్శనం భక్తులకు దూరం చేయడంతో భక్తులు ఆగ్రహం బ్యాక్ చేస్తున్నారు. దర్శనం లేకపోవడంతో భక్తులు దేవస్థానం ఉన్నత అధికారి దృష్టికి తీసుకొని వెళ్లడంతో సరైన



సమాధానం ఇవ్వకుండా నిర్లక్ష్యం గా సమాధానం ఇవ్వడంతో భక్తులు నోళ్ళు వెళ్ళబెట్టుకున్నారు. రెండు రోజుల క్రితం ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త చాగంటి కోటేశ్వర రావు మహానందిలో ప్రవచనాలు చెప్పడానికి వచ్చారు. ఆయన ప్రవచనాలు ఎక్కడ పెట్టినా వేల సంఖ్యలో వస్తుంటారు. మహానందిలో ఆయన ప్రవచనాల్లో అధికారుల నిర్లక్షం కొట్టొచ్చినట్టుగా కనపడింది. ప్రవచనాలు వినే వారు కరువయ్యారు. దోమల బాధ తో కొందరు వెనుతిరిగిపోతే కొందరు కాసేపు ఓపికతో విన్నా దోమలు అధికం కావడంతో ఖాళీ కుర్చీలు దర్శనం ఇచ్చాయి. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు శ్రీ సీతారాముల దర్శనం కల్పించకపోయినా అధికారులపై చర్యలు తీసుకుంటే మరో సారి ఇలాంటి సంఘటనలు జరగవని భక్తులు పేర్కొంటున్నారు.

# శంకరమల్లేశ్వరస్వామికి పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే గిత్త జయసూర్య

**జూపాడుబంగ్లా, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** జూపాడుబంగ్లా మండలంలోని తూడిచెర్ల సమీపంలో వెలసిన శ్రీశంకరమల్లేశ్వస్వామి క్షేత్రంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలు అంరగంవైభవంగా జరగుతున్నాయి. జాగరణ రోజైన ఆదివారం శ్రీ స్వామి వారి సన్నిధిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తరుపు నుంచి శ్రీ శంకరమల్లేశ్వర స్వామికి దేవాదాయశాఖ ఆధ్వర్యంలో నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, రాష్ట్ర యాదవ కార్పోరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్ల యాదవ్, మార్కెట్ యార్డు డైరెక్టర్ మాంద్ర సురేంద్రనాథ రెడ్డిలు పట్టువస్త్రాలు సమర్పించారు. శ్రీ స్వామి సన్నిధికి వెళ్లే రహదారి నుంచి మేళ తాళాలతో ఆలయం వరకు చేరుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం అధికారి, అలయ అర్చకులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. శ్రీ స్వామి వారికి పట్టువస్త్రాలను అందజేసిన ఎమ్మెల్యే,



కడియం, మాంద్రలు ప్రత్యే క పూజలు నిర్వహించారు. దేవాదాయశాఖ అధికారులు సంప్రదాయబద్ధంగా శ్రీస్వామి సన్నిదిజలో వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో నందికొటూ ్కరు మార్కెట్ యార్డు చైర్మెన్ వీరం ప్రసాదరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ గుంగ్రెడి మోహన్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్ గిరీశ్వరెడ్డి, సొసైటీ చెర్మెన్ పిక్కిలి శ్రీనివాసులు, మాజీ విఆర్ఓ రెడ్డి సుబ్బయ్య, వేణుయాదవ్, శంకర్‌మాదవ్, సంపత్ కుమార్, రమణారెడ్డి, వేణు గోపాల్‌రెడ్డి, రవియాదవ్, శొంటి రవికాంత్ తదిరులు పాల్గొన్నారు.

# గ్రీన్ కో కంపెనీ నిర్లక్ష్యంతో.. వణికి పోతున్న ప్రజలు

- బాంబ్ బ్లాస్టింగ్ ప్రాంతంలో కనిపించని హెచ్చరిక బోర్డులు
- నంద్యాల జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన బిజెపి నాయకుడు

**నందికొట్కూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** మిడుతూరు మండలంలోని పైపాలెం, నాగలూటి గ్రామాల సమీపంలో ఏర్పాటు చేసిన గ్రీన్ కో కంపెనీ నిర్వాహకుల నిర్లక్ష్యానికి పైపాలెం, నాగలూటి గ్రామాలతో పాటు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజల వణికి పోతున్నారు. పనుల నిర్మాణంలో భాగంగా గ్రీన్ కో కంపెని వారు (చదునుకొరకు) చేస్తున్న బాంబ్ బ్లాస్టింగ్ వలన ఇళ్ళు చీలికలు వస్తున్నాయని సమయపాలన పాటించకుండా పేల్చుతున్నారని స్థానికులు ఆంధోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా బా ంబ్ బ్లాస్టింగ్ (లోడ్) చేసే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు పాటించడంలేదని, బ్లాస్టింగ్ చేసేటప్పుడు చుట్టు ప్రక్కల ప్రాంతాలలో హెచ్చరిక బోర్డులు కాని, పేల్చే ముందు సైరన్ మ్రోగించడం కాని చేయక పోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం వస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది. రైతులు, రైతు కూలీలు రాత్రులందు పొలాలకు నీరు పెట్టేందుకు వెళుతూరు బాంబ్ బ్లాస్టింగ్ కు ఏర్పాటు చేసినప్పుడు ఆక్కడ సమీపం నుండి ఎవరు వెళ్ళ కుండా భద్రత తీసుకోవడంలేదని స్తానికులు వాపోతున్నారు. కొంత మంది తమ జీవాలను మేపుకునేందుకు వెళుతుంటారని ఎక్కడ కూడా హెచ్చరిక బోర్డులు, సెక్యూరిటీ గార్డ్స్‌కాని కనపడడంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. కావున ఇప్పటికైన గ్రీన్ కో కంపెనీ నిర్వాహకులు బాంబ్ బ్లాస్టింగ్ చేసే సమయంలో నిభంధనల మేరకు చర్యలు తీసుకోవాలని గ్రాస్తులు కోరారు. మధుసూధన్‌రెడ్డి, నరేష్ అనే రైతులు మాట్లాడుతు గ్రీన్ కో కంపెనీ(షోలార్)వారు ముందస్తు చర్యలు తీసుకోకుండా చేస్తున్న బ్లాస్టింగ్ (లోడ్) వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నామని దీనిపై ఎవరికి చెప్పిన పట్టించుకోవడం లేదని ఎలాంటి ప్రమాదం జరగక ముందే అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

**నంద్యాల జిల్లా కలెక్టర్ కు బిజెపి నాయకుడు ఫిర్యాదు:** గ్రీన్ కో కంపెనీ(షోలార్) వారు చాల నిర్లక్ష్యంగా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని బాంబ్ బ్లాస్టింగ్ చేసే సమయంలో ఎలాంటి చర్యలు తీసుకోకుండా చేస్తున్నారని నంద్యాల



జిల్లా బిజెపి జిల్లా ఉపాధ్యాక్షుడు మానపాటి శ్రీనివాసగౌడ జిల్లా కలెక్టర్ జి.రాజకుమారికి(వాట్సాఫ్ మెజేజ్)ఫిర్యాదు చేశారు. పనుల నిర్మాణం కోసం బాంబ్ బ్లాస్టింగ్ లోడ్ చేసి ఎక్కడ పడితే అక్కడే వదిలి వేస్తున్నారని, ఎటువంటి భద్రత లేకుండా చేస్తున్న ఈ చర్యల వలన అనేక గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రైతులు పొలాలకు జీవాలతో వెళుతారని అక్కడ హెచ్చరిక బోర్డులు కాని రక్షణగా ఎలాంటి ఏర్పాట్లు లేక పోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వెంటనే స్పందించి ప్రజలకు, రైతులకు, పశవులకు, వన్య ప్రాణులకు ముప్పు రాక ముందే కంపెనీ వారిపై తగు చర్యలు తీసుకోవాలని ఆయన కలెక్టర్ ను కోరారు.

# వివిపి,వివిఐపి ల సేవలో అధికార యంత్రాంగం.



**శ్రీశైలం ప్రాజెక్టు ఫిబ్రవరి 15,ప్రభాతవార్త :** శ్రీశైల క్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవపేతంగా జరుగుతున్నాయి. భక్తుల ఏర్పాట్లపై నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి క్షేత్రస్థాయిలో తిరిగి పర్యవేక్షిస్తున్నారు. ఆదివారం నాడు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మల్లన్న దర్శించుకునే భక్తులకు గంటల తరబడి కంపార్ట్మెంట్లలో, క్యూ లైన్ లలో నిరీక్షిస్తేనే తప్ప మల్లన్న దర్శన భాగ్యం కలుగుతుంది. అయితే విధుల్లో ఉన్న కొందరు అధికారులు వీఐపీ, వి వి ఐ పి ల దర్శనాలకు మాత్రం గేట్లు తాళాలు తెరిచి మరి లోపలికి ఆహ్వానిస్తుండడంతో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అయితే ఇదే అదునుగా కొందరు పోలీసులు కూడా ఆలయ ప్రవేశం చేయడం గమనార్హం. విధుల్లో ఉన్న కొందరి అధికారుల తీరును చూసిన భక్తులు పెదవిరుస్తున్నారు.

# నేడు నగరపాలకలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ



**కర్నూలు మున్సిపల్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్తః** కర్నూలు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక కార్యక్రమం సోమవారం ఉదయం 11 గంటలకు స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహిస్తున్నట్లు కమిషనర్ పి విశ్వనాథ్ ఆదివారం తెలిపారు. కార్యక్రమానికి నగరపాలక చెందిన అన్ని విభాగాల అధికారులు హాజరవుతారని కాలనీల్లో మౌలిక వసతులు, రహదారులు, డ్రైనేజీ, వీధి వెలుగులు, పరిశుభ్రత వంటి సమస్యలను ప్రజలు లిఖీతపూర్వకంగా సమర్పించవచ్చన్నారు. ప్రతి ఫిర్యాదు పురోగతిని పౌరులు స్వయంగా హెచ్‌టీటీపిఎస్.//. మీకోసం.ఏపీ. జివోవి.ఇన్ వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని కమిషనర్ తెలిపారు.

# ఛండి హోమంలో కాటసాని సోదరులు

: శ్రీకృష్ణ స్వామి వారికీ ప్రత్యేక పూజలు
: భక్తులకు అన్నదానము చేసిన కాటసాని సోదరులు

**బనగానపల్లె ఫిబ్రవరి 15ప్రభాతవార్త :** యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి వారి క్షేత్ర సమీపంలోని యాగంటి బసవన్న గోశాల నిర్వాహకులు బుర్ర వెంకటేశ్వర్లు దంపతుల ఆధ్వర్యంలో శివరాత్రి పర్వదినాన ఆదివారం ఏర్పాటుచేసిన చండీ హోమం కార్యక్రమానికి కాటసాని సోదరులు వైసీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ శాసన సభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, బనగానపల్లె మాజీ శాసన సభ్యులు కాటసాని రామిరెడ్డి దంపతులు, కాటసాని తిరుపాల్ రెడ్డి దంపతులు, వైసీపీ నాయకులు చల్లా సూర్య ప్రకాష్ రెడ్డి, కాటసాని గణేష్ రెడ్డి హాజరై శ్రీ కృష్ణ పరమాత్మునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి దంపతులు, పాణ్యం మాజీ శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి నిర్వహించారు. కాటసాని రామిరెడ్డి దంపతులు గోశాలను సందర్శించి గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. హోమం కార్యక్రమంలో యాగంటి పల్లె బండి బ్రహ్మానందరెడ్డి పాతపాడు వెంకటేశ్వర్ రెడ్డి, మీరాపురం మనోహర్ రెడ్డి, మీరాపురం మల్లేష్ రెడ్డి, ఎర్రగుడి రామసుబ్బారెడ్డి, పసుపల జనార్దన్ రెడ్డి, పసుపల ప్రసాద్ స్వామి, అన్నవరం సాయిరెడ్డి, కైప ప్రతాప్ రెడ్డి, ఇల్లూరు కొత్తపేట సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బ్రహ్మగుండంలో.. పొటెత్తిన భక్తజనం..!

- ఈ నెల15 నుంచి 18వతేది వరకు శివరాత్రి బ్రహోత్సవాలు

**వెల్దుర్తి, ఫిబ్రవరి15, ప్రభాతవార్త :** జిల్లాలోని శైవక్షేత్రాలలో ప్రసిద్దిగాంచిన బ్రహ్మగుండం పుణ్యక్షేత్రంలో ఆలయకమిటీ నిర్వాహకులు బొమ్మన రాజశేఖర్‌రెడ్డి, శ్రీ బ్రహ్మేశ్వరస్వామి దేవస్థానం, ఉత్సవాల ప్రత్యేక అధికారి హనుమంతరావు, కార్యనిర్వాహణ అధికారి ఇఒ ఆంజనేయులు ఆధ్వర్యంలో ఈ నెల 15 నుంచి 18వ తేది వరకు శివరాత్రి బ్రహోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆదివారం వేకువజామున నుంచే భక్తులు బ్రహ్మగుండానికి వేలాదిగా తరలివచ్చారు. భక్తులు అశేషసంఖ్యలో హాజరై పవిత్ర కొనేరులో స్నానం ఆచరించి ఆలయంలోని బ్రహ్మేశ్వరస్వామికి, అమ్మవారికి ప్రత్యేకపూజలు చేశారు. వెలుద్ర్తి గ్రామపెద్దలు, నాయకులు, ప్రముఖులు కుటుంబ సమేతంగా ఆలయానికి వచ్చి స్వామి, అమ్మవార్లకు ప్రత్యేకపూజలు చేశారు. ఆలయంలో గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచనం, పంచ గవ్య ప్రార్ధన, మంటపారాధాన, అంకురారోపణం చేశారు. రాత్రి 12.45 నిమిషాలకు వృశ్చికలగ్నంలో లింగోద్భవకాలమున శివపార్వతుల కళ్యాణోత్సవం అశేషభక్తజనుల నడుమ వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య, దేవాలయ ప్రాకారం చుట్టూ స్వామివారికి శేషవాహనోత్సవం నిర్వహించారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్నిరకాల మౌలికవసతులు కల్పిస్తున్నారు. త్రాగునీటిని ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు. ఆలయం ఎదుట పోలీస్ ఔట్‌పోస్టుతో పాటు, వైద్యశిబిరంను ఏర్పాటుచేశారు.

**- భక్తులకు మాజీ డిప్యూటీ సిఎం కెఇ కుటుంబీకులు అల్పాహారం ఏరా ్పటు..**

మహాశివరాత్రి సందర్భంగా సాయంకాలం నుంచి రాత్రి వరకు బ్రహ్మగుండానికి వచ్చే భక్తులకు కీ.శే. కెయి. మాదన్నగారి సంస్మరణార్ధము వారి కుమారులు మాజీ



డిప్యూటీ సిఎం కెయి క్రిష్ణమూర్తి, మాజీమంత్రి, ఎంఎల్‌సి కెయి ప్రభాకర్‌ల ఆధ్వర్యంలో పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబులచే అల్పాహారం ఏర్పాటు చేసి జిల్లా, మండల తెదేపా నాయకులతో కలిసి రాత్రి భక్తులకు వారు స్వయంగా వడ్డించారు.

**- మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి కుటుంబీకులు అల్పాహారం ఏర్పాటు...**

శివరాత్రి సందర్భంగా చెరుకులపాడు గ్రామం కీ.శే. కె. శివారెడ్డి, కె.చెరుకులపాడు లక్ష్మీనారాయణరెడ్డి, వైకాపా కార్యకర్త బోయసాంబశివుడుల సంస్మరణార్థం వారి కుటుంబసభ్యులు వైకాపా రాష్ట్రకార్యదర్శి కె.ప్రదీప్ కుమార్‌రెడ్డి, పత్తికొండ నియోజకవర్గ వైకాపా ఇంచార్జ దివంగత చెరుకులపాడు నారాయణరెడ్డి సతీమణి పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, క్రిష్ణగిరి ఎంపిపి డాక్టర్. కె. వెంకట్రామిరెడ్డి, వైకాపా యువనాయకులు కంగాటి రాంమోహన్‌రెడ్డి వారి కుటుంబసభ్యులచే భక్తులకు రాత్రి అల్పాహారం ఏర్పాటుచేసి జిల్లా, మండల వైకాపా నాయకులతో కలిసి భక్తులకు వడ్డించారు.

